
# మారే మారని మనుష్యులు

కె.వి.యస్. శర్మ.



కాలం నిత్యం మారుతూ వుంటుంది కొత్తకి పాతకి సంఘర్షణ తప్పదు కొత్త జయించి పాత బడేదాక ఈసంఘర్షణ జరుగుతూనే ఉంటుంది భావాల్లో కొత్తని వాంఛిస్తూ, ఆచరణలో పాతని వదలలేని మారీమారని మనుష్యులు ఈయుగసంధికి చెందిన వాళ్ళు కృష్ణ, మధు, సీతారామయ్య ఈ కోవకి చెందిన మనుష్యులు ఇటువంటి వ్యక్తులవల్ల బాధ పడేది మరొకళ్ళు అవవచ్చును వీళ్లవిషయంలో బాధపడ్డ వ్యక్తి సీతారామయ్యకూతురు పద్మ అయింది మధ్యతరగతి ఆడపిల్ల అందరి లాగానే ఆమె జీవితానికి ఆమె బాధ్యురాలుకాదు. దగ్గరైనవాళ్ళు, దగ్గరగా వచ్చిన వాళ్ళు ఆమెజీవితాన్ని పెద్ద మలుపులు తిప్పారు ఆమె వల్ల బాధ పడిన వ్యక్తి రఘు

పూర్తిగా మారిన మనుష్యులు మాత్రమే

# మారీ మారని...

కాలంలో పాత స్థానే కొత్తని నిల్పగలుగుతారు. రంగా, పాతని జయించే శక్తిలేని వాళ్ళు, కొత్తమీద మోజు చూపిస్తే అనర్థాలకి దారి తీస్తుందని నమ్మే మనిషి కాని ఎవరి కోణంలో వారుచేసింది సరైనదే ఆవిషయం వాళ్ళ నోటంటేవింటే

సీతారామయ్య ,

పద్మమా ఆఖరమ్మాయి మాపెద్దమ్మాయికి పద్మకి ఇరవై ఒకటో, ఇరవై రెండో సంవత్సరాల తేడా అంటే పద్మ మాపెద్ద మనవరాలికంటే ఒకయేడాది చిన్నది అందుకే పద్మ నన్ను 'నాన్నగారు మీవి పాతభావాలు" అంటుంది కాని నా కాలంలో నేనే విప్లవ వాదిని మాపెద్దఅమ్మాయికి ఆరోజుల్లో బియ్యే చెప్పించాను ఆడపిల్లలకి మిడిల్ స్కూలు చదువుకూడా అబ్బురమైన రోజుల్లో బియ్యే అంటే మాటలు కాదు నన్నందరూ ముందు కాలంలో పుట్టిసవాడివి తొందరపడ్డావు, అంటూ అభినందించేవాళ్ళు నేను మా నలుగురు ఆడపిల్లలకి మగపిల్లలతోపాటు సమానంగా చదువు చెప్పించాను పద్మ అక్కయ్య లందరికీ వైభవంగా పెళ్ళిళ్ళు చేశాను పద్మకి చెయ్యలేదని కాద్సు కాని ఈ ఉదంతం మొదలయ్యేసరికి పద్మ అవివాహిత అందుకే మా అబ్బాయిలు నన్ను ఎత్తిపొడుస్తూ ఉంటారు "నాన్నగారు వాళ్ళకి మనతోపాటు చదువు చెప్పించి, బోల్డు డబ్బు ఖర్చుచేసి పెళ్ళిళ్ళు చేసారు"అని ఒక్కొక్కప్పుడు మనం మారినంతగా మన చుట్టూ వున్న సంఘం మారదు "మా అమ్మాయికి డబ్బు ఖర్చు చేసి చదువు చెప్పించాను కనుక కట్నం లేకుండా పెళ్లి చేసుకోండి"అని ఎవరితోనైనా అంటే నవ్వేస్తిటిలో సంఘం ఉంది మనం మన సంఘంతో పాటే అందుకే మా అబ్బాయిలతో "మీర్లు ఇక్కడపోగొట్టుకున్నంత, మీభార్యలు పుట్టింటినుంచి తీసుకు రాలేదా?" అంటాను కాని వాళ్లకు వాళ్ల పెళ్లాలు తెచ్చినది ఉంటుండగా ఇంకా కావాలి వాళ్ల భార్యలు చదువుకోలేదని అందుకని వాళ్ళు కట్నాలు తేవడము న్యాయమని వాళ్ళ ఉద్దేశ్యం అసలు ముఖ్యమైన బాధ డబ్బుది కాదు తోబుట్టువులు చదువుకుని మీలేక్కేమిటి అని తిరగటం

పద్మ ఎమ్ ఎస్సీ పాస్ అయి పి హెచ్ డి కి టాటా ఇన్స్టిట్యూట్‌లో చేరతానంటే ఎంతో గొడవ జరిగింది ఆఖరికి నేనూ"అమ్మా! ఆడపిల్లలు చదువుకుని ఉద్యోగాలు చెయ్యాలా! ఊళ్లేలాలా? ఎందుకు వచ్చిన పి హెచ్ డి?" అని అన్నాను నేనలా అన్నానని దానికి కోపంవచ్చింది వాదోపవాదాల తరువాత పెళ్ళి కుదిరే వరకు కాలక్షేపంగా పి హెచ్ డి చెయ్యడానికి ఒప్పించాను మా ఇల్లు మల్లేశ్వరంలో అవటంవల్ల టాటా ఇంస్టిట్యూట్ నడిచేదూరంలో ఉండటం వల్ల ఒప్పుకున్నాను ఆడపిల్లలు పి హెచ్ డిలు అంటూ పెళ్ళి పెటాకులు లేకుండా ఉండటం నాకు నచ్చదు ఆడపిల్లలు ఎంత చదువుకున్నా పెళ్ళి చేసుకుని పిల్లా పాపలతో కలకలలాడుతు ఉండాలి ఆమాటంటేనే చాలు నాన్నగారు మీవి పాత బావాలు' అంటుంది పద్మమోహం చిట్లించి కొత్త అంటే పెళ్ళి చేసుకోకపోడమా? అయినా అందరూ ఇళ్లా అన్నవాళ్ళ అందమైన పెళ్లికొడుకు కన

పడగానే అభిప్రాయాలు తల్లక్రిందులైపోతాయి' అందుకనే పద్మతో పట్టుదలకి పోలేదు నేను

తరువాత హిందుపురంలో ఒక పెళ్ళికొడుకు ఉన్నాడంటే చూసాను అబ్బాయి డాక్టరు తెల్లగా అందంగా ఉన్నాడు పద్మతో పెళ్లికొడుకుపేరు కృష్ణ అని దశమినాడు చూసుకోడానికి తల్లిదండ్రులతో వస్తున్నాడని చెప్పాను దానికి పద్మ"నల్లనివాడు పద్మనయనంబులవాడు" అంటూ వేళాకోళం చేసింది కాని పెళ్లిచూపుల్లో కృష్ణని సిగ్గుపడుతూ దొంగ చూపులు చూడ్డం గమనించాను నచ్చనిపెళ్ళికొడుకు దగ్గర ఆడపిల్లలు సిగ్గుపడటం నాకు తెలియదు అందుకని వాళ్ళు అడిగిన లాంఛనాలతో పెళ్లి స్థిర పరిచాను

ఆరోజుల్లోనే మధు అనే విశాఖపట్నం అబ్బాయి ఒకడు పద్మ చుట్టూ తిరుగుతున్నాడని తెలిసింది అందుకని "పెళ్లి నిశ్చయమైన పిల్లవి బాగుండదని" పద్మని హెచ్చరించాను "మాట్లాడినంత మాత్రాన చెడిపోను" అని దురుసుగా సమాధానం ఇచ్చింది

కొన్నిరోజులకి కారణం తెల్పకుండానే కృష్ణా వాళ్ళు మాసంబంధం వద్దనుకున్నారని హిందుపురం నుంచి ఉత్తరం వచ్చింది నాకిట్లాంటి విషయాల్లో పౌరుషం జాస్తి ఆడపిల్ల తండ్రినైన కారణం చేత ఇతర్లని ప్రాధేయపడాలనే మనస్తత్వం కాదునాది పైగా కృష్ణకాకపోతే మరొకడు మధుని ఒకరోజు పద్మ పరిచయం చేసింది బుద్ధిమంతుడి లాగే ఉన్నాడు మధుయే పద్మని పెళ్లి చేసుకో వచ్చును అట్లాంటి కోరిక అతనికే ఉంటే నాతోవచ్చి మాట్లాడాలని నాఉద్దేశం అందుకని పద్మతో "మధుతో నువ్వు సినిమాలకి షికార్లకి పోడానికి వీల్లేదు మాట్లాడితే ఫరవా లేదు కాని, అదైనా మనింటికి తీసుకువచ్చి మాట్లాడితే సరి" అన్నాను ఎంత పాతకాలపు వాడినైనా ప్రేమించుకోడం అర్థంచేసుకోగలను అల్లా అని ఆడపిల్లల్ని విచ్చల విడిగా వదిలెయ్యలేను అమెరికాలో లాగా డేటింగులు నెకింగులూ ఇండియాలో కుదరవు ముఖ్యంగా అబ్బాయిలు అమ్మాయిలతో ఫ్రీగా డేటింగులు చెయ్యటానికి ఇష్టపడతారు కాని, ఇతర్లతో డేటింగు చేసిన అమ్మాయిల్ని పెళ్లాడ్డానికి ఇష్టపడే అంతగా వాళ్ల మనస్సులు ఎదగలేదు అందుకని మన జాగ్రత్తలో మనం ఉండాలి

ఒక కంటు కనిపెడుతూనే చూడనట్టు ఊరుకున్నాను మరు వేసంగి కాలం ఇంటికి వెళ్లినప్పుడు మధు స్నేహితుడు మా దూరపుబంధువు అయిన రంగ వచ్చి "మావయ్యా! మధుకి పద్మం టేను, పద్మకి మధు అంటేను ఇష్టములా కనిపిస్తోంది పెళ్లి చేసెయ్యి" అన్నాడు వాడు ఇంస్టిట్యూట్ లోనే ఉన్నాడు "ఇష్టమైతే నేను వద్దన్నానా" అన్నాను కాని రంగ ఉద్దేశం నేను పూనుకుని వాళ్ల పెళ్లి చెయ్యాలని ప్రేమించుకోడం వాళ్ల వంతు, పెళ్లి చెయ్యడం పెద్దవాళ్ల వంతూనా మధు రంగాతో నోరు విప్పి చెప్పలేదుట కాని రంగ గ్రహించినదానిని బట్టి మధు వాళ్ల

పెద్ద వాళ్లతో నేను వెళ్లి కట్నం కానుకలు మాట్లాడితే మధు పని సులభం అవుతుందిట. ఆడపిల్లలవాళ్ళు వచ్చి కదిపితేకాని వాళ్ల వాళ్ళు ఒప్పుకోరుట వాళ్లని కాదనే ధైర్యం మధుకి ఉండక పోవచ్చునుట అంత తల్లిదండ్రుల చాటువాడు హోస్టలు గదుల్లోనో లైబ్రేరీల్లోనో ఉండక ప్రేమంటూ వీధిలో పడ్డం ఎందుకుట? ప్రేమించేముందు నా అనుమతి పొందాడా? తనే తనతల్లిదండ్రులతో ఈవిషయం కదిపి ఒప్పించవచ్చుగా, పైగా రంగంలో ఈరాయబారం ఎందుకు? తను వచ్చి నన్ను విశాఖపట్నం వెళ్లమని అడగటానికి నామోషియా? నాకు పట్టుదలలు ఉన్నాయి. నేను విశాఖపట్నం పోలేదు వాళ్ళు వేరే సంబంధం చూసుకున్నారు అది తెలిసిన రోజు పద్మ మధునే సమర్థించింది మధు తనతో స్నేహంగా మాత్రమే ఉన్నాడంట కాని పెళ్లి చేసుకుంటా ననలేదుట.

"కొన్నాళ్ళకి రంగనుంచి, మధువాళ్ళ పెద్దవాళ్ళు నన్ను అపార్థం చేసుకున్నారని, నేను మధుకోసం వలపన్నానని అనుకున్నారని తెలిసింది రేపువాళ్ళమ్మాయి ఎవరితోను తిరగకపోతుందా? ఇంకెవరైనా ఇదేమాట వాళ్లని అనకపోతారా! ఈ కాలపు యువకులకి ప్రేమపేరుతో కలిగే థ్రిల్, ఉద్రేకం అంటే, ఇష్టం వాళ్ల పెద్దవాళ్లకి మాత్రం కట్నాలు కానుకలంటే ఇష్టం అయ్యో, మన వెధవ వాళ్లఅమ్మాయితో తిరిగాడే ఇప్పుడు మనం చేసుకోమంటే ఆ అమ్మాయి గతేంకాను అన్నజ్ఞానం వాళ్లకిఉండదు. ప్రేమించడానికి అక్కర్లేని అనుమతులు పెళ్లాడ్డానికి కావాలి ఈ యువకులకి ఎందుకంటే పెళ్లి చేసుకుని తల్లిదండ్రుల అండలేకుండా తమ కాళ్లపై తమ నిలబడగలమన్న ధైర్యం వాళ్లకిలేదు

కృష్ణ — నేను నాతల్లిదండ్రులకి ఒక్కణ్ణే సంతానం కోవటంవల్లే పద్మ నాజీవితంలో అడుగు పెట్టిందని నా నమ్మకం లేకపోతే హాయిగా ఎమ్ డి. చేసుకుని ఏ ఫారిన్ పోయేవాణ్ణో ఈలోగా నాకు పద్మ ఎవరో తెలియకుండానే పద్మకి పెళ్ళిఅయి ఉండేది కాని ఇదంతా విష్‌ఫుల్ థింకింగ్

నేను ఎమ్ డి చదువుతానని వ్రాస్తే చదివింది చాలు బెంగుళూరునుంచి వచ్చి మావూళ్లో అంటే హిందూపురంలో ప్రాక్టీస్ పెట్టమని నాన్నగారు వ్రాసారు అందుకనే ఎమ్ బి బి యస్ తో చదువు ఆపి, హిందుపురం వెళ్లిపోయాను ప్రాక్టీసులో స్థిరపడ్డానో లేదో నాకు సంబంధాలు రావటం మొదలుపెట్టాయి అమ్మ దాంతో లంకంత కొంపలో కి ఒక్కతే ఉండటం, కొడుకుకోడలు తనకళ్ల ముందు ముచ్చటగా తిరగటం లాంటి విషయాలు మాట్లాడటం మొదలు పెట్టింది ఆరోజుల్లోనే సీతారామయ్యగారు మా ఇంటికి వచ్చారు చదువుకున్న పిల్ల అనగానే అమ్మ ముచ్చటపడింది పెళ్లి చూపులకి నన్ను బయల్దేరతీసింది చూస్తే వచ్చిన నష్టం ఏమీలేదని, చూసాక పిల్లనచ్చలేదని చెప్తే సరిపోతుందని ఆలోచించి బయల్దేరాను

వాళ్లది మల్లేశ్వరం పదో మెయిన్ దగ్గర పెద్ద ఇల్లు? ముందు తోట ఇల్లుచాలా ఆకర్షణీయంగా ఉంది సీతారామయ్యగారు పెద్దమనిషి తరహాగా కనిపించారు. కాఫీలు అయ్యాక పెళ్లికూతురు పద్మ

వచ్చి ఎదురుసోఫాలో కూర్చుంది. మారె తనెపాటరంగా సిగ్గుపడుతూ కూర్చోలేదు. ఏదో మాటలు జరిగాక "పెళ్లయ్యాక పి. హెచ్. డి. పూర్తిచేస్తుందా అమ్మాయీ?" అని అడిగారు నాన్నగారు. దానికి సీతారామయ్యగారు "మీ ఇష్టం. మీరెలాచెప్తే అల్లా చేస్తుంది." అన్నారు. అంతేనా అన్నట్టు పద్మకేసి చూసాను. పద్మ అందంగా నవ్వింది. అనవ్వు నన్నాకట్టుకుంది. ఆక్షణంలోనే పద్మని చేసుకోడానికి నేను నిశ్చయించుకున్నాను.

ఇంటికి వెళ్లాక మాకు పద్మ నచ్చిందని వ్రాయటం సీతారామయ్యగారు వచ్చి అన్ని మాట్లాడుకోడం జరిగాయి. ఇంతలోనే పిడుగుపాటుగా ఒకరోజు ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది.

"కృష్ణగారూ!

మీరు పద్మని వివాహం చేసుకోబోతున్నట్టు



తెలిసింది. మీలాంటి అమాయకున్ని చూస్తే నాకు జాలి మీరు పద్మకి ఎన్నోవారో తెలుసా? ప్రస్తుతం ఆ అమ్మాయి ఇక్కడ ఇద్దరబ్బాయిలతో తిరుగుతోంది. ఇదిచాలను కుంటాను.

ఇట్లు
పరోపకారి"

ఈ ఉత్తరం చూసాక నాకు మతిపోయింది నమ్మడమా నమ్మకపోవడమా ఏమీ తేల్చుకోలేకపోయాను బెంగుళూరులో ఉన్న నా స్నేహితుడికి ఈ ఉత్తరంలోని విషయాల నిజానిజాలు తెలుసుకోమని ఉత్తరం వ్రాసాను ఆ స్నేహితుడు ఇద్దరబ్బాయిల సంగతి తెలియదుకాని పద్మ, మధు అనే అబ్బాయితో చాలా మందికి చాలాసార్లు కనిపించిందని, వాళ్లిద్దరు కలిసి ఒక డిపార్టుమెంటువాళ్లే నా కారని ఇన్స్టిట్యూట్ వాళ్లు చెప్పారు అని, అంతకుమించి తనకి తెలియదని వ్రాసాడు. బహుశా నన్ను బాధపెట్టడం ఇష్టంలేక ఇంకేమి విశేషాలు వ్రాసి ఉండడు ఇతర్లతో తిరిగిన, తిరిగే స్వభావం ఉన్న ఆడపిల్లని చేసుకోగల విశాలహృదయుం నాకులేదు. ఆడపిల్లలకి మగపిల్లలకి మధ్య ఆకర్షణకాని స్నేహాలు ఉండవని నా అభిప్రాయం. నా ఫ్రెండ్సు చాలామంది వాళ్ళ స్నేహితుల్ని నాకు పరిచయంచేసారు. కాని ఒక్కడు ఒక్కడైనా స్నేహితురాళ్లని పరిచయం చెయ్యలేదు. వాళ్ళవాళ్ల స్నేహితురాళ్లతో ఉన్నప్పుడు నన్ను చూడనట్టు నటించడం నా కలవాటైనదే ఆ స్నేహం నిజంగా వాళ్లకి అంత పవిత్రమైనప్పుడు వాళ్ళ స్నేహితురాళ్లని ఇతర్లనుంచి దాచుకునే అవసరం లేదే బహుశా — నాని పాత భావాలు ఏమో! నా మనస్తత్వాగి లేదేమో!

అనవసరంగా గ్రంథం పెంచటం ఇష్టంలేక వివరాలేవి లేకుండానే "మేము మీ సంబంధం వదులుకున్నా"మని నాన్నగారు వ్రాసారు దాంతో సీతారామయ్యగారు పరిగెత్తుకుని వస్తారని నాన్నగారు

# వహారి ఘారని...

అభిప్రాయపడ్డారు కాని ఆయనలా రాలేదు అందుకని సీతారామయ్యగారు తేలుకుట్టిన దొంగగా వూరుకున్నారని అందుకని ఆ ఉత్తరంలోని విషయాలు నిజమై ఉంటాయని మావాళ్లు అర్థం తీసారు

కాని ఇవన్నీ నా కనవసరం నా భావి భాగస్వామితో నేనూహించుకున్న కలలు చెదిరిపోయాయి. నా మనస్సు విరిగిపోయింది. పద్మ, మధుతో సుఖపడాలని కోరుకోటం తప్పించి నా పద్మకి ఏమీ సహాయం చెయ్యలేను అల్లా, నాకు అర్ధాంగి కావల్సిన పద్మ ఏమీకాకుండా అయింది

రఘు:— పద్మకి నేను ఏమీకాను నాకు పద్మ చాలా అవుతుంది. నేను పద్మని ప్రేమించాను కాని, పద్మనన్ను ప్రేమించలేదు ఒక సెలవురోజున పద్మని డైనివిదో క్రాస్ బస్సుస్టాండు దగ్గర చూసాను సున్నటగా నాజూకుగా నాగరికంగా ఉంది అందుచేత నాకు ఆ అమ్మాయిని పలకరించాలనిపించింది అందుకు అబ్బాయిలందరూ అవలంబించే పద్ధతిలో "మిమ్మల్నెక్కడో చూసినట్టుంది"అని పలకరించాను ఆ అమ్మాయి అనవసరంగా సిగ్గులు భయాలు ఎరుగకుండా చక్కగా గౌరవంగా కలివిడిగా మాట్లాడింది. నేను బెంగుళూరు బార్‌లో పనిచేస్తున్నట్టు చెప్పాను

తరువాత పద్మ చాలాసార్లు కనిపించింది. నేను కూడా ఏదోపని పెట్టుకుని తాతా ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్లి పద్మను కలుసుకునేవాణ్ణి. క్రమంగా నాకు పద్మంటే ప్రేమ ఏర్పడింది కాని ఆ విషయం పద్మకి చెప్పలేదు సమయం కోసం చూస్తున్నాను మా ఇంట్లో మా అమ్మగారు నాన్నగారు నేను చేసుకుంటానన్న అమ్మాయిని కాదనరు అందుకనే ధైర్యంగా ఆమెతో పరిచయం చేసుకున్నాను

ఆయితేకొన్ని రోజుల తరువాత ఆమెతో రంగ, మధు అని ఇద్దరు అబ్బాయిలు కనిపిస్తూ వచ్చారు. పద్మనన్ను వాళ్లకి పరిచయం చేసింది మధు కళ్లల్లో నేనంటే అయిష్టత కనిపించింది అయినా నాకు మధుతో ఏమీ సంబంధమని వూరుకున్నాను. కాని కొన్నాళ్లకి పద్మ మధుతో మాట్లాడుతున్నప్పుడు విన్నంత ఉత్సుకతతో నేను మాట్లాడుతున్నప్పుడు వినదని అనిపించటం మొదలైంది ఇది కేవలం నా అనుమానం కావచ్చును. మధు చొరవకల వాడు నేను పద్మతో ఉన్నప్పుడు పద్మ తన స్వంత మైనట్లు వచ్చి మధ్యలో కల్పించుకునేవాడు అదే వాళ్లిద్దరు ఉన్నప్పుడు పొరపాటున నేనెప్పుడైనా వెళ్తే పానకంలో పుడకలాగా వచ్చాడురా అన్నట్టు మొహం పెట్టి ఆపైన నా ఉనికిని గమనించకుండా మాట్లాడ్డం సాగించేవాడు క్రమక్రమంగా మధుకి పద్మ ప్రోత్సాహం ఉన్నట్టు నా కనిపించటం మొదలైంది. నా విషయంలో పద్మ ప్రోత్సహించదు. బహుశా పద్మకి మధుంటే ఇష్టంకాబోలు. నేను ఉట్టి ఉట్టి స్నేహితుణ్ణి మాత్రమే మధు ప్రేమికుడు. ఈభావం కలుగటంతో నేను పద్మని చూడ్డం మానుకున్నాను

కొన్నాళ్లకి పద్మకి పెద్దవాళ్లు కుదిర్చిన సంబంధం తప్పిపోయిందని తెల్సింది అప్పుడు పద్మ పెళ్లి కుదిరిన పిల్లా అని ఆశ్చర్యపోయాను పద్మ ఎప్పుడూ ఆ విషయం చెప్పలేదు ఆ తరువాత పద్మ చాలాసార్లు మధుతో కనిపించింది తప్పనిసరిగా మాట్లాడేవాణ్ణి మాటలనిండా మధుని గురించి పొగడ్త అల్లాపద్మ వెర్రిగా మాట్లాడుతుంటే మధు, చూసావా నా గొప్పతనం అన్నట్టు నిలబడేవాడు. నాకెందుకో మధుని చూస్తే వళ్లు మండేది కాని చేసేదేమీలేదు

ఆ తరువాత ఒక పిడుగులాంటి వార్త విన్నాను. మధు వాళ్ల తల్లిదండ్రులు కుదిర్చిన సంబంధం బుద్ధిమంతుడిలా చేసుకున్నాడని మరి పద్మ! ఏమో! నాకు జాలి వేసింది పాపం పద్మ దగాపడింది. పద్మలాంటి అమ్మాయిలు ప్రపంచంలో చాలామంది ఉన్నారు నన్ను కాదనుకుని మధుఏదో వరగబెడతాడనుకొని మధుతో తిరిగింది తియ్యటి కబుర్లు చెప్పి మోసం చేసాడు!పాపం! కాని నేను జాలిపడి ఏం చెయ్యగలను? నేను తిరిగి పద్మ జీవితంలో అడుగు పెట్టలేను ఇంకో మగవాణ్ణి ప్రేమిస్తోందని తెలిసి నా ప్రేమ నాలోనే ఇంకిపోయింది ఇప్పుడు దాన్ని బయటికి తియ్యాలన్నా పూర్వం ఉన్నంత నిష్కల్మషంగా ఉండదు కృత్రిమంగా ఉంటుంది అందుకే పద్మంటే జాలిఉన్నా సహాయం చెయ్యగలస్థితిలో లేను

మధు — మాది విశాఖపట్నం నేను సివిలింజనీరింగులో పి హెచ్ డి చెయ్యటానికి ఇండియన్ ఇంసిట్యూట్ ఆఫ్ సైన్సులో చేరాను మా ఇంసిట్యూట్‌లో ఉన్న అమ్మాయిలు, మారోజుల్లో అంత బావుండేవారు కాదు అందమైన అమ్మాయిలకి తొందరగా పెళ్లి అయిపోతుందని అందుకని పెద్ద చదువులకి రారని నాస్నేహితుడు రంగా అనే వాడు. నామొదటి రెండేళ్ల ఇంసిట్యూట్ జీవి



తలో పెద్ద విశేషాలు ఏమీ జరగలేదు. మొదటిసారి నీకు మొదట్లో ఇంస్టిట్యూట్ అనే ఎడారిలో ఒక అందమైన అమ్మాయి అనే ఒయాసిస్సును చూసి ఆశ్చర్య పోయాను మరోసారి అదే అమ్మాయి నాస్నేహితుడు రంగా తో మాట్లాడుతుంటే చూసాను దాంతో నాకో ఆమె ఎవరో తెలుసుకోవాలన్న కోరిక కలిగింది రంగా ని అడిగాను ఆమె పేరు పద్మ అని ఫిజిక్సులో పి హెచ్.డి చేద్దామని ఇంస్టిట్యూట్ లో చేరిందని వరుసకి తనకి మావయ్య అయిన సీతారామయ్యగారి అమ్మాయి అని తెలిసింది "అయితే నీకు కాబోయే శ్రీమతి అన్నమాట" అన్నాను "నామొహం అటువంటిదేమీ లేదు" అన్నాడు నిర్లిప్తంగా "అయితే నాకు పరిచయం చెయ్యవా?" అని అడిగాను వత్తిడి చెయ్యగా చెయ్యగా రంగా నాకు పద్మకి పరిచయం చేసాడు ఆతరువాత

రంగాతో ఎప్పుడైనా ఫిజిక్సు డిపార్టుమెంటుకి వెళ్ళి పద్మతో మాట్లాడే వాడిని పద్మ నిరాడంబరంగా ఉంటూ వెకిలితనం లేకుండా గౌరవము కలిగించేలా మాట్లాడేది ఈ గుణం నాలో ఆకర్షణ పెంచింది నాకు పద్మకి మాప్ నవలంటే ఇష్టం అందులో ముఖ్యంగా రేజర్సు ఎడ్జి గురించి గంటల తరబడి మాట్లాడుకునేవాళ్ళం ఆరోజుల్లోనే నాకు రఘు అనె లాయర్ని పద్మ పరిచయం చేసింది నేను ఆంధ్రాయూనివర్సిటిలో చదువుకునేరోజుల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకి లా విద్యార్థులకి పడేదికాదు లావాళ్లని మేము చెటు కింద ప్లీడర్లు అనిపిలిచే వాళ్ళం అది రఘుని చూడగానే గుర్తుకు వచ్చింది పైగా అతను మాఇద్దరి సాహిత్య చర్చలను వింటూ ముడుముకు పోడం మాస్తే నాకు ఎతనంటే సదభిప్రాయం కలుగ లేదు కొన్నాళ్ళకి రఘు పూర్తిగా కనిపించటం మానేసాడు నేను రఘు విషయం మర్చి పోయాను

కొన్నాళ్ళకి రంగా వచ్చి పద్మకు స్థిరపడిచిన సంబంధం తప్పిపోయిందని చెప్పాడు పద్మపెళ్లి నిశ్చయం అయిన అమ్మాయా! అని ఆశ్చర్య పోయాను పద్మ ఇంకొకరిదని తెలిస్తేపరిచయం పెంచుకోక పోదునే అనుకున్నాను ఎందుక తప్పి పోయిందని రంగాని అడిగాను పెళ్లికొడుకు స్నేహితుడు రంగాకి కూడా స్నేహితుడుట అతను చెప్పిందాని ప్రకారం పెళ్లికొడుక్కి ఎవరో పద్మ ఎవరితోనో తిరుగుతోందని ఆకాశరామన్న ఉత్తరం వ్రాసారుట అందుకని ఈసంబంధం మానుకున్నాడుట అయితె ఈవిషయం ఏమీ వ్రాయకుండా "మీసంబంధం వదులుకున్నాము" అని పొడి మాటలు వ్రాయడం చేత పద్మకి, సీతారామయ్య గారికి కారణం తెలియదుట తను చెప్పలేదుట నేనాశ్చర్య పోయాను! నేను పద్మతో పిక్నిక్‌లకి, సినిమాలకి వెళ్లలేదే! ఎవరో ఎందుకిలా వ్రాయాల్సి వచ్చింది? బహుశ అసూయతో రఘు చేసిన పనేమో! అతని వాలకం అల్లాగే ఉంటుంది' అని అనుకుని నా అనుమానం రంగాతో చెప్పాను

"రఘుకి పెళ్లికొడుకు ఎల్లా తెలుసంటాడు.



బుద్ధ భగవానుడికి బోధి వృక్షం కిందా, అశోక చక్రవర్తికి కళింగ యుద్ధరంగంలోనూ వేమనయోగికి వేశ్యా గృహంలోనూ జ్ఞానోదయ మయినటు గాథలు విన్నాం ఉన్నటుండి ఈ మధ్యని నాకూ జ్ఞానోదయుమయినట నిపించింది అంటే కనువిప్పు కావడమన్నమాట. అంటే అజ్ఞానాంధకారం పటాపంచలయిపోవటం. జ్ఞాన చక్షువు తెరచుకోవటం ఇది ఎలా జరిగిందీ అనికదూ, ఏమా ఆశ్చర్యం?—

ఒక చల్లటి సాయం సమయం చలి గజగజ లాడిస్తూ వ్రూటే వైభోగాన్ని గుర్తుకు తెస్తూంది వేడివేడి టీ తాగి, మిాఠానుపాలా బిగించి, ఒక్క సిగరెట్ ముటించా అంతే—

ఛ— ఏవిటూ ఈ జీవితం? అని పించేసింది అంతా విరక్తి వైరాగ్య ధోరణి ఏవిటీ మానవ జీవితం?— తప్పు అని తెలిసీ తప్పు చెయ్యటం పాపపుణ్య విచక్షణ ఎరిగిన్నీ పాపాలే చెయ్యటం మహా పాపం!— ఘోర పాపాలు!!— ప్రమాదమని తెలిసివుండీ ఆటంబాంబుతో చెలగాటమా?—

కాఫీలో కెఫిన్ విషం టీలోనూ అటువంటిదే మరొక విషం పళ్ళూ, వళ్ళూ కూడా పాడుచేస్తుంది— తాంబూలం ఇక— సిగరెట్?— దీన్ని మించిన మృత్యువు మరొకటి లేదే!— స్లో— పాయిజన్ అంటే చాపకింద నీళ్లమాదిరిది 'పొగతాగనివాడు దున్నపోతయి పుటును' అన్నవాడు శుద్ధ అబద్ధాలకోరు పొగతాగితే నాలు కాన్సరు వచ్చే తీరుతుంది— అని డాకర్లంతా ఏక కంఠంతో నొక్కి వక్కాణిస్తున్నారే!—

అయితే— విషం విషమని తెలిసిన్నీ ఎందుకీ వ్యసనాలు?— అనేది ప్రస్తుతాంశం నిజంగా రీసెర్చి చెయ్యవలసిన విషయమిది ఎక్కడిదాకానో ఎందుకు— ఇప్పుడు నా మటుక్కి నాకు సిగరెట్ తాగటం సిగ్గుచేటనిపిస్తుంది తల వంచుకున్నా రెండువేళ్ల మధ్యనీ ఇరుక్కున్న సిగరెట్ నా వేపు జాలిగా చూసింది, మళ్లీ జాలి తలుస్తానేమో

నాకు జాలి పుటనే లేదు పైగా— కసి, రోషం, ఆవేశం పెల్లుబికాయ్ నన్నూపివేశాయ్

ఉన్నపళంగా— కళ్లెర్రజేశా పళ్ల పటపట కొరికా రెండు వేళ్ల మధ్యనీవున్న సిగరెట్‌ను రెండు పెదిమల మధ్యనినొక్కిపెటూ ఘటిగా ఒక్క పీల్పు— ఒక్కటే ఒక్కటీ— పీల్చేసి, తీసి, కసికొద్దీ టప్పుమని నేలనేసి కొటా. 'రాక్షసీ, చావ్!—' అంటూ కాలి బొటన వేలితో నల్లిని రాసినటు రాసేశా

సిగరెట్ కి జన్మరాహిత్య మయింది.

నాకు జ్ఞానోదయ మయింది

నేనింక సిగరెట్ ముటను

చీకటి పడింది చలి ఎక్కువయింది ప్రాణం వెచ్చదనంకోసం రెపరెపలాడింది.

అబ్బా!— ఏమిటిదీ?— మరీ బొత్తిగా డల్‌గా వుందే— నాలాంటి ప్రాణులకోసమే కదా భగవంతుడు సిగరెట్‌ను సృషించాడూ?—

ఈ ఐడియా తటిందో లేదో— టిన్నులో సిగరెట్ ఆటె పెదిమల మధ్య నిలిచింది. లైటర్— యాంత్రికంగా వెలిగించింది

గుఫ్ . ఒక్క పఫ్ . హాయ్ హాయ్!—

ఇదేమిటని అడక్కండి నాకు తెలుసు. నే సిగరెట్ కాలుస్తున్నా, నాకు తెలుసు నా తప్పు నాకు తెలుసు నేను చేసిన తప్పు, చేస్తున్న తప్పు నాకు తెలుసు తన తప్పును తాను తెలుసుకో గలిగిన వాడే జ్ఞాని. నా తప్పును నేను తెలుసుకున్నాను కనక— నేను?—

ఇతర్ల మంచితనం మీదలేదు" అన్నాడు రంగో అయినా నా అభిప్రాయం నాది. ఈ సంఘటన వల్ల నేను పద్మకి దగ్గరగా జరిగాను పద్మకూడ నేనంటే పూర్వంకంటే ఇష్టం చూపించింది

బాగా పరిచయం పెరిగాక ఒకరోజు పద్మని సినిమాకి పిలిచాను వాళ్లనాన్నగారి అనుమతిపొందితే రావటానికి అభ్యంతరం లేదంది నవ్వుతూ! ఇంకా నయం ప్రేమిస్తున్నా వన్నానుకా అంటే ఒహాశ మా నాన్నగారి అనుమతి తీసుకోండి అనే దేమో! ఆ రోజుల్లోనే పద్మ నన్ను వాళ్లింటికి తీసుకువెళ్లి వాళ్ల నాన్నగారికి పరిచయం చేసింది ఆయన మా పరిచయాన్ని ప్రోత్సహించకపోయినా అడ్డు పెట లేదు రంగా మాత్రం "పద్మ ఇప్పు టికే ఒకసారి జీవితంలో దెబ్బతింది ఆమెను పెళ్లి చేసుకుందామన్న ఆలోచన నీకు లేకపోతే ఆమెతో నువ్వు తిరగటం తగ్గించుకో" అన్నాడు. ఈ రంగా నూతనత్వం సహించలేడు ఆడపిల్లలు పెళ్లిమ్మ కటు కుంటారని ఆక్షేపిస్తాడు ప్రేమ వివాహాలంటే నమ్మకంలేదు అతని దృష్టిలో యువకులందరూ భీరువులు అందుకని "ఆమెతో తిరిగితేకాని ఆమెను అర్థం చేసుకటానికి వీలుకాదు అర్థం చేసుకుంటేకాని వివాహం చేసుకోడానికి వీల్లేదు. ఎల్లా?" అన్నాను "నువ్వు అర్థం చేసు కుని నీకు పద్మ సరిపడదని తేల్చుకుంటే పద్మ గతేంకాను" అన్నాడు రంగా. గాని ప్రస్తుత పరి చయంతో పెళ్లి చేసుకుంటానని వాగ్దానం చెయ టం ఎల్లా అని ఆలోచించాను.


అందుకని నేను, పద్మ, మా పరిచయాన్ని పంఘం నిర్ణయించిన పరుధుల్లో ఉంచాము పెంమకో లేదు దీనివల్ల తెలిసింది ఒకటే ఈ రోజుల్లో ప్రేమ వివాహాలకి, పెద్దవాళ్లు నిర్ణయించిన పెళ్లి ళ్లకి తేడాలేదు ఇల్లా ఆలోచిస్తూ ఉంటే వేసంగి కాలం వచ్చింది మామిడికాయ్లు తినవచ్చునుకదా అని విశాఖపట్నం వెళ్లాను

మా నాన్నగారు నాకు పెళ్ళి సంబంధాలు చూస్తు న్నారని తెలిసింది మా అమ్మ ప్రతి సంబంధం గురించి వివరాలు చెప్పిం ఎవళ్లు ఎంతెంత కట్నాలు ఇస్తారో చెప్పింది 'ఇంకా ఈ కాలంలో కట్నాలేమిటమ్మా" అన్నాను అది విని మా నాన గారు "నీ చెల్లెళ్లిద్దరికి కట్నాలు లేకుండా పెళ్లి చెయ్యగలిగితే నువ్వు కట్నం తీసుకోడం మానేయ వచ్చు నాకే అభ్యంతరంలేదు" అన్నారు మాది మధ్యతరగతి సంసారం నాన్నగారు అక్కయ్య లిద్దరికి పెళ్లిచేసి అప్పికంగా దెబ్బ తిన్నారు అన్నయ్య పెళ్లితో కొంత పుంజుకున్నారు పోసి ఇంకా పెళ్లికాని కూతుళ్లాయన కిద్దరున్నారు. నేను వాళ్ళకి కట్నాలివ్వకుండా మంచి సంబంధాలు వాళ్లిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకుంటే! అంతే నా ఉద్దేశం ప్రేమ పెళ్లిళ్లు కట్నా లెగవేసే మార్గాలుకాదు కాని మగ పెళ్లివారి కోర్కెల జోరు తగ్గుతుంది. కాని నా చెల్లెళ్లిద్దరు అమాయ కులు వాళ్లని ఎవరైనా మోసం చెయ్యవచ్చును. వాళ్లని ఇతర్లు మోసం చెయ్యడానికి అవకాశం ఇవ్వడం నా కిష్టంలేదు అయితే నా సంగతంటే, నేను పద్మ విషయంలో హద్దుమీరకుండా నిగ్రహం చూపిస్తున్నాను కాని చెల్లెళ్ల పెళ్లికోసం నేను కట్నం తీసుకోవాలి కాని సీతారామయ్యగారు కట్నం ఇస్తారా? మైసూరుదేశం కట్నాల ఆచారం అంటే లేదుకదా? అయినా ఎందుకైనా మంచిదని నాన గారితో పద్మ విషయం చెప్పాను. నాన్నగారు, "నువ్వు చెప్పినదాన్నిబట్టి వాళ్ల వంశం మంచిదని పిల్లలు బుద్ధిమంతురాలని తెలుస్తోంది అందుకని ఈ విషయం పెద్దవాళ్లకి వదిలెయ్యి సీతారామయ్య గార్ని వచ్చి నాతో మాట్లాడమని చెప్పు" అన్నారు.

నాన్నగారు చాలామంది తండ్రులకంటే హృదయ వైశాల్యం చూపించారు అందుకని వెంగుళూరు వెళ్లాక పద్మను కలుసుకోలేదు ఎందుకైనా మంచిదని రంగా 'సామర్థ్య పద్మని కలుసుకోడం లేదేం?" అని అడిగినప్పుడు నాన్నగారి అభిప్రాయం చెప్పాను నన్ను సీతారామయ్యగారితో వెళ్లి ఈ విషయం మాట్లాడమని రంగా నాకు సలహా ఇచ్చాడు నేను వెళ్లి నాకు కట్నం కావాలని సీతారామయ్యగారి నెల్లా' అడుగుతాను అందుకని వెళ్లనన్నాను రంగా "నేను ముందర హెచ్చరించి నప్పుడు నేను పాతకాలపువాడినని అన్నావు గుర్తుందా? మరి నా మాటేమిటి? కొత్త వాడివికదా? మరి ఈ పాతకాలపు అలుళ్ల బెటెందుకు అని ఎత్తి పొడిచి, వెళ్లిపోయాడు

నాన్నగారికి, కట్నం కావలసి వస్తుందని నేను ఊహించలేదు ఇది ఎదురుచూడని సమస్య. అదృష్టం కొద్దీ నేను పద్మతో తప్ప ప్రేమిస్తున్నట్టు చెప్పలేదు. తరువాత పద్మ వచ్చి రంగా వచ్చి సీతా రామయ్యగారిదగ్గర ఈ విషయం ఎత్తాడని, నేను కూడా చెప్తే బావుంటుందని సలహా ఇచ్చింది. నా తరుపున పద్మనే మాట్లాడమన్నాను. ఏమను కుందో ఏమోకాని కళ్లల్లో నీళ్లు నింపుకుని జవాబు చెప్పకుండా వెళ్లిపోయింది నన్ను పద్మ అర్థం చేసుకోలేదు. అసలు విషయం రంగా ద్వారా విన్న సీతారామయ్యగారింకా ఎందు కాలస్యం చేస్తున్నారో! బహుశ ఆయనకి నేనంటే అల్లుడుగా యిష్టం లేదేమో! అందుకనే పద్మ ఉద్దేశం నేను ఆయన్ని బతిమిలాడాలని కాబోలు అది నాకు చేతకాదు. అయినా ఆడపిల్ల తండ్రికి అంత అహంకారం పనికిరాదు ఇంక ఇందులో నేను చేసేందు కేమి కన్పడ్డంలేదు

రంగా —నా కథునాతనత్వం అంటే కిటదు. నాకు స్నేహితుల్లోను చుట్టాల్లోను కూడా బి సి నాటి మనిషి నన్న పేరుంది నాకు టెరిలిన్ చీర లంటే ఇష్టంలేదని ఒకసారంటే "అల్లాగా తాత గారు" అంది పద్మ ఒకరితో ఒకరు పోటీపడుతూ స్త్రీలు దేహ ప్రదర్శన చెయ్యటం న కిష్టం



లేదు. నా భార్యనా నేను చెయ్యాలనుకునే ఇతర్లు చేస్తే చూడవని నేనేమి అనడంలేదు ప్రదర్శించే వాళ్ళకి, దాన్ని అనుమతించే ఇంట్లో పెద్దలకిలేని అభ్యంతరం మధ్య నా కెందుకు! అయితే ఇంట్లో చెల్లెళ్లను పలుచని, కురుచవిని కట్టుకోవద్దని శాసించి వూళ్లో వాళ్లకి, వాటి ప్రాశస్త్యం గురించి లాభాలు గురించి ఉపన్యాసాలివ్వను వాళ్లనీ వద్దనే చెప్తాను అయినప్పటికీ వాళ్లుచేస్తేమాత్రం కళ్లు మూసుకుని బుద్ధిమంతుడిలా వెళ్లాల్సిన అవసరంలేదు నాకు స్త్రీలు తమ భర్తలను ఇతర్ల ఆకర్షణనుంచి తప్పించడానికి,కాపాడుకోడానికి మొదలు పెట్టిన ఇతర్లను తమకి తెలియకుండా ఆకర్షించే స్థితికి పోతారు ఇల్లా నా అభిప్రాయాలు దీనిమీద చెప్పుకుపోతుంటే వో గ్రంథం అవుతుంది.

ఇదంతా ఎందుకు చెప్పానంటే మధు నన్ను తన్ని పద్మకు పరిచయం చెయ్యమన్నప్పుడు నాకు సగం ఇష్టంలేదు నాకీ అర్థం పర్థంలేని స్నేహాలిష్టం లేదు అయితే జరిగిన పొరపాటేమిటంటే అప్పటికే పద్మకి కృష్ణకి వివాహం నిశ్చయమైందన్న సంగతి నాకు తెలియదు మధు వత్తిడికి తట్టుకోలేక పరిచయం చేసిన తరువాత కొన్నాళ్లకి దీనికారణంగా పద్మ పెళ్ళి తప్పిపోయిందని తెలిసినప్పుడు చాలా విచారించాను అందుకని మధుని స్నేహాన్ని ఎందుకైనా మంచిదని కాస్త అదుపులో ఉంచమన్నాను పెళ్లి చేసుకుంటే పరవాలేదు చేసుకోలేకపోతే? ఎందుకంటే మన పెళ్లిళ్లకి సంఘంలో ఉన్న స్థాయి చాలా దేశాలనుంచి భిన్నమైంది మన సంఘంలో అబ్బాయి పెళ్లిళ్లమీద, వాళ్ల తల్లి దండ్రులకి, ఆడపడుచులకి, ఆది కారాలు అవసరాలు ఉన్నాయి లవిఉన్నాయని వాటికి కట్టుబడి ఉండాలి అబ్బాయిలకి తెలుసును అల్లాంటి వాళ్ళు ఆడపిల్లలతో స్నేహం ఎందుకు చెయ్యాలి? ఇది పవిత్రమైన స్నేహం అంటారు ఏళ్లు అందుకనే కాబోలు పద్మ తనకి పెళ్లి నిశ్చయమైనా, నాగరికతా మోహమాటంతో మధుతో పరిచయం పెంచుకుంది "నాకు పెళ్లి నిశ్చయమైంది"అని మాటవరుసకైనా అంటె "నువ్వు బి సి మనిషివి పెళ్లి నిశ్చయం అయినంతమాత్రాన మాట్లాడితే మైలపడిపోతావా?" అని ఎవరైనా అంటారేమో అన్న అనుమానం వల్లా, దానివల్ల తనకి జరిగే అవమానంవల్ల అనుకుంటాను పద్మ మధుతో ఆ విషయం చెప్పలేదు ఏమైనా ఈ పవిత్రమైన స్నేహాలంతా అదోరకం అబ్బాయిలు అమ్మాయిలతో పవిత్రమైన స్నేహం నెరపటానికి చూపించినంత ఉత్సాహం, తాపత్రయం, అబ్బాయిలతో చేసుకోడానికి చూపించరు పరిచయాలు అవంతటవి కలిగితే ఆ సంగతి వేరు ఏమీతెలియని ఆడపిల్లతో ఆమె అందాన్ని చూసి కాక మరి ఏమితెలిసి, స్నేహం చెయ్యాలన్న తహతహ చూపిస్తారు? ఏమీ తెలియని అబ్బాయితో "ఇతన్తో ఇవాల్టినుంచి స్నేహం చేద్దామని అనుకోరేం" ఎవరు? నాతో మగవాళ్లు ఎవరూ వచ్చి కావాలని ఎప్పుడూ పరిచయం చేసుకోలేదు. ఒక్కసారి ఒక ఆడపిల్ల అల్లా ప్రయత్నించి మాట్లాడించి చూసి, బహుశా క్రితం శతాబ్దమనిషి అనుకున్నట్టుంది మళ్లీ మాట్లాడలేదు. పోతే ఈ మధువే వాళ్ల చెల్లెళ్లతో ఎవరైనా ఈ విధమైన పవిత్రమైన స్నేహాన్ని చెయ్యటానికి ప్రయత్నిస్తే ప్రోత్సహిస్తాడా? పోనీ ఇంకో అబ్బాయితో పవిత్రమైన స్నేహం చేసిన అమ్మాయిని ఈ మధు పెళ్లాడ్డానికి ఒప్పుకుంటాడా?

యువకులమైన మనం ఎప్పటికైనా మానసికంగా ఎదిగితేతప్ప మన హిందూదేశంలో ప్రేమకి అర్థం ఉండదు ఈమధ్య ఎక్కడో చదివాను ఇతర్ల మీద ఆధారపడ్డ వాళ్లకి ప్రేమించే హక్కులేదని ఇదిమన నేటి పరిస్థితికి నిర్వచనం నాకు కొత్తంటే భయంకాదు కాని కొత్తమీద మోజుకొద్దీ అటువేపు పరిగెత్తుతు, మనతో పాతను కూడా లాక్కుపోవాలనుకునే వాళ్లని చూస్తే భయం

కృష్ణ, పద్మని కాదనటంలో కూడా నాకిదే మనస్తత్వం కనిపించింది అతనువచ్చి నిజానిజాలు తెలుసుకోవాల్సింది అయినా అతనిలో మనం తప్పుపట్టలేము మన మందరం కూడా మానసికంగా ఎదగలేదు కృష్ణకి తనెదగలేదన్న విషయంతెలిసి, పెళ్లి చేసుకుని పద్మని సూటిపోటీమాటలతో బాధపెట్టేకంటే తప్పుకోటం మంచిదని అనుకుని ఉండవచ్చును ఎందుకైనా మంచిదని ఆరోజు మధుని మందలించాను అనవసరంగా పద్మతో పరచయం పెంచుకోవద్దని దానికి మధు తనెప్పుడు పద్మతో ప్రేమిస్తున్నానని చెప్పలేదని కనుక తను పెళ్లిచేసుకుంటాడనే నమ్మకంతో పద్మ తనతో స్నేహం చెయ్యటంలేదని అందుకని తను పద్మను పెళ్లి చేసుకోకపోతే ద్రోహం చేసినట్టు అవదని చెప్పాడు అమాటైతే అనలేదు కాని, ఆదర్శాల మైకంలో ఆచివరిదాకా తీసుకు వెళ్లాడు అయితే ఆమెను ప్రేమిస్తున్నానని నోటితో చెప్పకుండానే, తను ప్రేమించి ఆవిషయం ఆమెకు తెలిసేలా చేసాడు కాని ఏ వెరుకువల్లో నోటితో వాగ్దానం చెయ్యకుండా శ్రద్ధతీసుకున్నాడు తను పద్మని పెళ్ళి చేసుకోవాలనే అనుకున్నాడు


అయితే పరిస్థితులెదురు తిరిగేసరికి, తమ చేసింది మోసం కాదనుకున్నాడు. పద్మతో రఘు స్నేహాన్ని సమర్థించలేనివాడు, తను పద్మని మురిపించి పెళ్లిచేసుకోలేక పోవటాన్ని చాలా సులభంగా సమర్థించుకో గలిగాడు

మధు తన్ని పెళ్లిచేసుకోబోడం లేదన్న విషయం తెల్సినప్పుడు పద్మ ఏడ్చింది కాని ఇదే పద్మ రఘు ఆశలు పెంచుకున్నాడని గుర్తించలేదు. రఘు నిరాశతో పోటీనుండి విరమించుకున్నప్పుడు బాధపడలేదు తనది రఘుది అన్నా చెల్లెళ్ల ప్రేమ అని అనుకునుండవచ్చును

ఏది ఏమైనా పద్మ ఆడది రఘు మగవాడు. పద్మ ఓటమి పద్మజీవితాన్ని మార్చినంతగా, రఘు ఓటమి రఘు జీవితాన్ని సంఘ పరంగా మార్చదు. పద్మకింక పెళ్లి జరగడం కష్టం రఘుకి విషయం తెలిసినా రఘుకి పిల్లనిచ్చేవాళ్లు ఉంటారు పద్మని పెళ్లి చేసుకునే వాళ్లుండరు పద్మ చురుకైంది, అందమైంది తెలివైంది, మంచిది కాని ఆమెకు పెళ్ళి కాదు

పద్మ — నేను పి హెచ్.డి చేస్తానంటే "ఉద్యోగాలు చేస్తావా? ఊళ్లేలుతావా?" అన్నారు నాన్నగారు కాని ఎమ్ ఎస్సి ఉద్యోగాలు చేసి ఊళ్లేల దానికి చెప్పించారా! నాన్నగారిమీద అందుకే నాకు చాలా కోపం వస్తుంది ఎంతో కష్టంమీద నేను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సులో చేరాక, నా పి హెచ్ డి ఆపు చేయించటం కోసం నాన్నగారు కృష్ణ అనే డాక్టరబ్బాయి సంబంధం తీసుకువచ్చారు పెళ్లి చూపులకి చాలా అయిష్టంగా తయారయినా కృష్ణని చూసాక మనసు మార్చుకున్నాను మాపెళ్లి స్థిరపడింది

తరువాత రఘు, మధు నాజీవితంలో వాళ్లంతటగా వాళ్లు అడుగుపెట్టారు స్నేహం కోరిన పెద్దమనుషులను కాదనటం ఎల్లా! ఇంత చదువు చదివి ఇన్నాళ్లు సిటీలో ఉండి పల్లెటూరి గబ్బిలాయిలాగ మూగగా ఉండటం ఎల్లా! పెళ్లి నిశ్చయమైంది కనుక కొత్త స్నేహాలు మానేస్తామా! అందు



కనే స్నేహం చేసాను అయితే రఘు అనాటిట లనే ఎందుకో కనిపించటం మానేసాడు బహుశః అతను పని తొందరలో ఉండి ఉంటాడు అతనిమీద నాకు పెద్ద అభిమానం కలుగక ముందే కనబడ్డం మానేసాడు అందుకని అతను కనపడటంమానేసి వందుకు నేను పెద్ద బాధ పడలేదు

ఈలోగ కృష్ణవాళ్లు మాసంబంధము వదిలేసు కున్నామని వ్రాసారు నాకు చాలా బాధ వేసింది నాన్న గారు పంతానికి పోయి హిందూపురంవెళ్ల లేదు ఆడపిల్లని కన్న నేరానికి మగపిల్లాడి తల్లి దండ్రులకి లోకువ కావటం నాన్నగారి కిష్టంలేదు అల్లా అని నాకు స్వయం నిర్ణయాధికారం వదల లేదు తన అనుమతి తీసుకో కుండా ఏపనీ చెయ్య టానికి ఒప్పుకోరు, చిన్నప్పుడు మగపిల్లలస్కూల్లో చదివించారు. కాని పిల్లలందరు పిక్నిక్‌కి దానికి వెళ్లినప్పుడు పంపించేవారు కాదు అంతనమ్మకం లేనివాళ్లు మగపిల్లల స్కూల్లో చదివించటం ఎందుకు? ఆత్మవిశ్వాసం కలగాలని ఆడపిల్లలకి చదువు చెప్పిస్తారు కాని "నేను నిన్నెప్పుడూ రక్షిస్తూ ఉండాలి" అని చెప్పి కలిగిన ఆత్మ విశ్వాసం పోగొట్టేస్తారు, పెద్దవాళ్లు

కృష్ణ సంబంధం తప్పి పోవడంతో నేను కన్న కలలు కరిగిపోయి మనకు గాయపడింది ఆగాయం మధు స్నేహంతో క్రమేపి మానింది కాని మధు అతి జాగ్రత్తమనిషి ప్రేమ, పెళ్లి అన్న విష యాలు సంభాషణలో దొర్లకుండా మాట్లాడేవాడు మేమెప్పుడైనా జింఖానా కాఫీకాంటీన్‌లోను, అక్కడా కలుసుకునే వాళ్లం రంగాఅని నాకు మధుకి పరి చయం చేసిన మా చుట్టాలబ్బాయి కిదంతా ఇష్టంలేదు అతను వయసుకు మించిన చాందసత్వం చూపించేవాడు ఏమైనా నేను మధుతో స్నేహం పెంచుకున్నాను మధు నోటితో ప్రేమించానని అనక పోయినా అతనికళ్లల్లో ఆభావం స్పష్టంగా చదవ గలిగేదానిని నాకు ఆదర్శవాదులంటే ఇష్టం కనుక మధంటే తొందరగా ఇష్టం ఏర్పడింది

కాని వేసంగి కాలం సెలవుల తరువాత విశాఖ పట్నం నుంచి వచ్చాక మధు కనిపించటం మానే సాడు రంగాని అడిగితే మధు మాపెళ్లి సంగతి వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడాడని, అయితే వాళ్లు మా నాన్నగారు వెళ్లి వాళ్లతో అన్ని విష యాలు మాట్లాడితే బాగుంటుందని అనుకుంటు న్నారని తెలిసింది అదేవిషయం రంగా నాన్నగారితో అన్నప్పుడు నాన్నగారు "ససేమిరా" అన్నారు నాన్న గారికి తాను కుదర్చని సంబంధానికి కట్నాలు కానుకు లివ్వటం ఇష్టంలేదనుకుంటాను "అంతగా మధు నిన్ను ప్రేమిస్తే పెళ్లి చేసుకోమను అతనికి చేతకాకపోతే నన్ను చెయ్యమని అతను వచ్చి లడిగితే దివ్యంగా చేస్తాను స్నేహంపేరిట నిన్ను మభ్యపెట్టి పెట్టినప్పుడు నా అనుమతి తీసుకున్నాడా? అప్పుడు నా గౌరవం ఉంచాడా? ఇప్పుడు నేనెందుకు ఉంచాలి. అతను నిన్ను అంతగా కావాలని కోరుకుంటే అతని పెద్దవాళ్లని వచ్చి నాతో మాట్లాడమను"అన్నారు.

# మారీ మారని...

నేనేం జవాబు చెప్పలేక ఏడ్చాను

అప్పుడు నాన్నగారు శాంతించి "అతన్ని వచ్చి నేను పద్మని విపరీతంగా ప్రేమించాను ఆమె లేకుండా నేను బ్రతుకలేను కనుక నా మీద దయ తలచి మావాళ్లతో మీరువెళ్లి మాట్లాడండి అన మను ఆ మర్నాడే విశాఖపట్నం వెళ్లాను నీకుచేత నైతే అతన్ని నా దగ్గరకు తీసుకురా నా అనుమానం నువ్వు అతన్ని ప్రేమించినంతగా అతను నిన్ను ప్రేమించలేదని 'అన్నారు నాకు మధుమీద నమ్మకం ఉంది అందుకని మధుని "మన సుఖంకోసం వచ్చి నాన్నగారిని చూడమన్నాను"' అలా అడగడం తన గౌరవానికి భంగమన్నాడు నాన్నగారు "నేనుచెప్ప లేదా అతను ఏదో తమాషాకి నీతో తిరిగాడు కాని నిన్ను ప్రేమించలేదని"అన్నారు

ఈమగవాళ్ల గౌరవాల మధ్య ఆభిజాత్యాలమధ్య నా జీవితం నలిగిపోయింది చాలమంది మధ్యతరగతి ఆడపిల్లలలాగానే నా జీవితానికి నేను బాధ్యురాల్ని కాను. ఆశలు పెంచుకోటం నావంతు తుంచటం వాళ్ల వంతు

రంగా - అప్పుడే పద్మమీద రకరకాల ప్రచా రాలు జరిగిపోతున్నాయి పద్మకి, అవతలి వాళ్లను మభ్యపెట్టితేతప్ప వివాహంకాదు ఆ తరువాత వాళ్లకి నిజం తెలిసినప్పుడు రభస తప్పదు పద్మంటే సానుభూతున్న వ్యక్తినైతేతప్ప, పద్మను నేను ప్రేమించలేదు అయినా పద్మ నడత మీద నాకు నమ్మకం ఉంది పద్మకినేను ప్రేమించకపోవడం తప్పుగా కన్పించకపోతే, నేను నచ్చితే, వివాహం చేసుకోడానికి అభ్యంతరంలేదు అందుకే పద్మతో 'నేను, నిన్ను ప్రస్తుతం ప్రేమించడంలేదు నువ్వు నన్ను ప్రేమించడం లేదని తెలుసు నీ కభ్యంతరం లేకపోతే, నేను, నిన్ను పెళ్లిచేసుకుంటాను భర్తగా నిన్ను ప్రేమించగలను నన్ను నువ్వు భర్తగా గౌర వించగలిగితే! మా వాళ్లతోను, మీ నాన్నగారితోను నేను మాట్లాడుతాను ఇది నీమీద జాలికాదు నేను, నా భార్యకి కావాలని కోరుకునే



మా లక్షణాలు నీలో ఉన్నాయి. కనుక నాకభ్యంతరం లేదు కాని నిన్ను ఊహా ప్రపంచంలో తిప్పగల భావాలేమీ నాకులేదు నీ ఇష్టం" అని చెప్పాను

పద్మ ముందర ఆశ్చర్యపోయింది ఆమె నాలో ఇంత సాహసం చూసి ఆశ్చర్యపోయిఉంటుంది. తరువాత ఆపేక్షగా చూసింది సమ్మతి తెలిపింది. ఆమాపుచాలు దానివెనకాతల భావాలను చదవ టానికి ప్రయత్నం చెయ్యను

సీతారామయ్య — రంగా, పద్మను చేసుకుం టానని ముందరకి వచ్చినప్పుడు నిజంగా నేను ఆశ్చర్య పోయాను తన తల్లిదండ్రుల్ని ముఖ్యంగా పద్మకి మొగపిల్లలతో తిరిగే అలవాటుందని అపఖ్యాతి వచ్చాక, ఒప్పించ గలిగిన అతనికి నాసమ్మతి తెల్పటం తప్ప ఇంకేమనగలను పద్మ నడిగితే "రంగాకి భార్య నవటం నాఅదృష్టం అనుకుం టాను" అంది రంగాని భాందసుడని ఎగతాళిచేసే పద్మ, జీవితంలో నిజమైన విలువల్ని సరిగ్గా అర్థం చేసుకున్న తరువాత గౌరవించడంనేర్చు

రంగా నాకెప్పుడూ ఇష్టమైనవాడే ముఖ్యంగా అతనిధైర్యం నాకు చాలా నచ్చింది అందుకని కట్నంలోను కానుకల్లోను తక్కువచేయకుండా ఘనంగా పెళ్లి చేసాను రంగా, నాకు కట్నం అక్కర్లేదని ఆదర్శాలు వల్లె వేయలేదు ఇచ్చింది పుచ్చుకున్నాడు ఇవ్వనిది అడగలేదు.

ముగింపు

ఈయుగసంధిలో యువకులు తమతోకాకుండా ఇతర్లతో ఆడపిల్లలు స్నేహం చేస్తేదాన్ని పవిత్రం తంగా ఉహించగల స్థితికి పెరగలేదు తను పిల్ల నలుగురిలో తిరగటం తప్పు పట వి తల్లిదండ్రులు తమ ప్రమేయం లేకుండా తమపిల్ల తనకి నచ్చిన వాడిని ప్రేమిస్తే సహించే స్థితిలో లేదు. తమ అనుమతితో తమకళ్లెదురుగా, తమ రక్షణలో రేపు తాము కట్నం ఇవ్వాల్సిన అవసరం లేకుండా ప్రేమిస్తే అభ్యంతరం చూపించటం లేదు "మా అబ్బాయి ఏ అమ్మాయితో తిరిగినా ఏం చేసినా మాకు సంబంధం లేదు మా అబ్బాయికి రావలసిన కట్నం వచ్చి తీరాల్సిందే" అనే మగపిల్లల తల్లి దండ్రులు కన్పిస్తారు

కృష్ణ, పద్మ, మధు, సీతారామయ్య మధుతల్లి దండ్రులు ఈయుగ సంధికి చెందిన మారీ మారని మనుష్యులు మారీ మారని మనుష్యులలో కొందరికి పాతని మార్చి కొత్తని తీసుకురావాలన్న ఉబలాటం ఉన్న తీసుకు రాగల శక్తి సామర్థ్యాలు ఉండవు అందుకని కాలం మారేవరకు రాగలశక్తి సామర్థ్యాలు ఉండవు అందుకని కాలం మా వరకు పాతపద్ధతే అవలంభిస్తే నయం అనుకునే వ్యక్తి రంగా అయితే పాతకి స్వస్తి చెప్పగలశక్తి అటువంటి వాళ్ళకే ఉంది మారిన వాళ్లతోపాటు అంత వేగంగా సంఘం మారదని అందువల్ల కొత్తను బలవంతంగా తీసుకురా ప్రయత్నిస్తే పర్యవసానాలు ప్రమాదంగా ఉండవచ్చునని గుర్తిం చిన వాడు అయితే అవసరం వచ్చినప్పుడు పూర్తిగా మారిన మనిషిగా నిలబడ్డాడు రంగా ●